

# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 02 సంచిక : 12 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, గురువారం.04 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4
















# నివాస్ న్యూస్
## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 12 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, గురువారం.04 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



**రిపోర్టర్లు కావలెను**

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

**నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి**


# త్వరలోనే మరో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.





**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల్లో మొత్తం లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు' లో భాగంగా హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. హుస్నాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత పదేళ్ల కాలంలో నిర్లక్ష్యానికి గురైన గౌరెల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. గడీలు, పెత్తందార్లకు వ్యతిరేకంగా సర్దార్ పాపన్న గౌడ్ నాయకత్వంలో బహుజనుల రాజ్య స్థాపనకు ఇక్కడి నుంచి శ్రీకారం చుట్టారని ఆ ప్రాంత ప్రాధాన్యతను గుర్తుచేశారు.

తెలంగాణ మలిదశ ఉద్యమానికి కరీంనగర్ జిల్లా అండగా నిలిచిన తీరు, సోనియా గాంధీ ఇచ్చిన మాట, తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాలని డిసెంబర్ 3 న తెలంగాణ కోసం శ్రీకాంతా చారి బలిదానం చేసుకున్న ఘటనను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, శ్రీకాంతా చారి ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో భవిష్యత్తులో తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి వ్యవసాయ రంగంలో 1.04 లక్షల కోట్ల రూపాయలను వెచ్చించినట్టు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాల భర్తీ.. ఇలా చెప్పుకుంటూ వెళితే అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్ , గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈ నెల 8, 9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించాలని నిర్ణయం
రేపు వివిధ రాష్ట్రాలకు వెళ్లనున్న మంత్రులు
వివిధ రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించనున్న మంత్రులు
జమ్ము, గుజరాత్ సీఎంలను ఆహ్వానించనున్న ఉత్తమ్
పంజాబ్, హర్యానా సీఎంలను ఆహ్వానించనున్న దామోదర
ఏపీ సీఎంను ఆహ్వానించనున్న మంత్రి కోమటిరెడ్డి
కర్నాటక, తమిళనాడు వెళ్లనున్న మంత్రి శ్రీధర్‌బాబు
యూపీకి పొంగులేటి, రాజస్థాన్‌కు పొన్నం ప్రభాకర్
ఛత్తీస్‌గఢ్‌కు కొండా సురేఖ, బెంగాల్‌కు సీతక్క
మధ్యప్రదేశ్‌కు తుమ్మల, అసోంకు జూపల్లి
బిహార్‌కు వివేక్, ఒడిశాకు వాకిటి శ్రీహరి
హిమాచల్‌కు లక్ష్మణ్, మహారాష్ట్రకు అజారుద్దీన్
ఢిల్లీ సీఎంతో పాటు కేంద్రమంత్రులు..
గవర్నర్లను ఆహ్వానించనున్న తెలంగాణ ఎంపీలు

# సీఎం, డిప్యూటీ సీఎం తో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా కేంద్ర మంత్రులను తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ



న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3 పెద్దపల్లి ఎంపీ లిడా. గడ్డం వంశీకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు తెలంగాణకు చెందిన ఇతర ఎంపీలతో కలిసి నేడు న్యూఢిల్లీలో ప్రధానమంత్రినరేంద్ర మోదీ ని మర్యాదపూర్వకంగా కలిసి, లిలిడిసెంబర్ 8%–%9లి తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగనున్నతెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు హాజరుకావలసిందిగా ఆహ్వానించారు. ఆపై పార్లమెంట్‌లో రక్షణ శాఖ మంత్రిరాజ్‌నాథ్ సింగ్ రైల్వే, ఐటీ %ఉ% సమాచార ప్రసార శాఖ మంత్రిఅశ్వినీ వైష్ణవ్, గృహనిర్మాణ / పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తో విడివిడిగా సమావేశమై సమ్మిట్ ఆహ్వాన పత్రాలను అందించారు. ఈ సమావేశాల్లో సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న "తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్"లి, రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమల విస్తరణ మరియు భవిష్యత్ ప్రాధాన్యత అంశాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ అభివృద్ధి దిశలో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందని, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి కేంద్ర – రాష్ట్ర సమన్వయం అత్యంత కీలకం అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

# సీతక్క ఎంట్రీ తో ములుగులో వార్ వన్ సైడ్.

## సూర్య భాయ్ దెబ్బకు ప్రతిపక్షాలు విలవిల

**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 3**



కంటి చూపుతో రాజకీయాలను శాసించే అదృశ్య శక్తి, సమ్మక్క సారలమ్మల వారసురాలు మంత్రి సీతక్క ఎంట్రీ తో War వన్ సైడ్ అయిపోయింది. ఎటుచూసిన సీతక్క హవా నడుస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే... BJP & BRS లాంటి దిగ్గజ పార్టీలకు కను చూపు మేరలో సైడ్ చేసి విజయ పతాకాన్ని ఎగరవేసిన ఘనత ఆమెది. నేడు తెలంగాణ రాష్ట్రానికి మంత్రి,, అదే కాకుండా ప్రత్యేకించి ములుగు నియోజకవర్గానికి 11 వందల కోట్ల రూపాయలు నిధులు తెచ్చి, ములుగులో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ప్రతిపక్షంలో ఉన్న, ప్రజాపక్షంలో ఉన్న ఆమె దారి... ప్రజల దారి. నేటికీ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా... అవిశ్రాంత నాయకురాలిగా ప్రజాసేవ చేస్తూ... ప్రజల మన్ననలు పొందుతున్నారు. తాను అధికారిక కార్యక్రమాల్లో బిజీగా ఉన్న తరుణంలో తన కుమారుడు కుంజ సూర్య రామ్ ఏ సూర్య భాయ్ ప్రజాసేవ కార్యక్రమాల్లో తల్లికి తగ్గ తనయుడిగా బుల్లెట్ వేగంతో ప్రజాసేవ కార్యక్రమాల్లో దూసుకు పోతున్న విషయం విధితమే. ఒకానొక సందర్భంలో సూర్య భాయి వేదికపై మాట్లాడుతూ ఆపదలో ఉంటే ఏ పార్టీ వాడు(బీజేపీ, BRS EXT.) అని నేను చూడను నా సహాయం వారికి అందిందా లేదా అనే విషయాన్ని మాత్రమే నేను గమనిస్తాను అని అన్నారు అంటే ఎంత గొప్ప ఉదార స్వభావము గల నాయకుడో చెప్పనక్కర్లేదు. అలాగే విద్యార్థులకు, యువతకు తనదైన స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనారోగ్యంతో బాధపడుతూ... కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న చిన్నారి గుండెకు ఆపరేషన్ చేయించి, చిట్టి తల్లి ప్రాణాలు కాపాడిన ఘనత సూర్య భాయ్ అని చెప్పక తప్పదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరెన్నో. సూర్య బాయ్ చేసిన సేవలను ప్రజలు గుర్తించి పార్టీలకతీతంగా ఆయన నాయకత్వానికి జై కొడుతున్నారు. ములుగు రాజకీయాలను వన్ సైడ్ వార్ గా మార్చిన ఘనత సీతక్క తో పాటు సూర్య కి చెందుతుంది

# పంచాయతీ బరిలో యువతరం.. నామినేషన్లు వేసినోళ్లలో 73 శాతం 30 నుంచి 44 ఏండ్లలోపువాళ్లే !




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

సర్పంచ్ బరిలో 62%, వార్డు సభ్యుల్లో 78% యువతే మొదటి, రెండో విడత నామినేషన్లలో ఇదే ట్రెండ్













# చలమయ్య జ్ఞాపకార్థం తనయులు వస్త్రాల పంపిణీ...





ఉమ్మడి కడప జిల్లా నివాస్ న్యూస్ మైదుకూరు నియోజకవర్గం పసుపులేటి చలమయ్య పసుపులేటి లక్ష్మీదేవి జ్ఞాపకార్థం వారి తనయులు పసుపులేటి మల్లేష్ పసుపులేటి వినోద్ కడప జిల్లా పొద్దుటూరు నియోజకవర్గం అమ్మ నాన్న మదర్ థెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమంలో బుధవారం రోజున వృద్ధులు మరియు వికలాంగులకు వస్త్రాలు దానం చేశారు. ఈ సందర్భంగా పసుపులేటి వినోద్ మాట్లాడుతూ తన తండ్రి తల్లి వారు బ్రతుకున్న కాలంలో పేదవారికి సహాయం చేసే మంచి మనసున్న వారిని గుర్తు చేస్తూ వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదో ఒక ఆశ్రమంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ముఖ్యంగా వృద్ధులకు వికలాంగులకు ఈ సేవలు ఉపయోగపడతాయని వారి స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు యధావిదంగా కొనసాగిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి తనయుడు మరియు మదర్ థెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమం సెక్రటరీ తుమ్మల్ షేక్ అలీ వృద్ధులు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు

**రక్త దానం చేయండి ప్రాణ దాతలు అవ్వండి : తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి**

**గురు స్వామి ని సన్మానించి బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ డాక్టర్ సందీప్ బ్లడ్ బ్యాంక్ పి ఆర్ ఓ దినేష్ వైద్య బృందం**





**నివాస్ న్యూస్ ఖమ్మం**

ప్రతి బుధవారం తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి అన్న ప్రసాదం కేంద్రం వద్ద నిర్వహించే రక్తదాన శిబిరంలో భాగంగా బుధవారం గురుస్వామి ని గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ డాక్టర్ సందీప్ (ఎండీ పేథాలజీ), బ్లడ్ బ్యాంక్ పి ఆర్ ఓ దినేష్ మరియు వారి వైద్య బృందం కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు యాసా దీప, జిల్లా గౌరవ సలహాదారు పగడాల కిషోర్, టౌన్ అధ్యక్షులు బంధు అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ముస్తఫా నగర్ అన్నదాన పీఠం వ్యవస్థాపకుడు లక్కీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదాతల సేవలను అభినందించారు.

# ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జాతీయ సంస్థ చే ఆహ్వాన ర్యాలీ.






**హైదరాబాద్ జిల్లా డిసెంబర్ 3 న్యూస్**

ప్రపంచా వికలాంగుల దినోత్సవం సందర్భంగా అలీ యవర్ జంగ్ జాతీయ వాక్కు మరియు శ్రావణ వికలాంగుల సంస్థ ప్రాంతీయ కేంద్రం సికింద్రాబాద్ సిబంది మరియు ట్రైనీస్ వారు డిసబిలిటీస్ (వాక్కు మరియు శ్రావణ వికలాంగుల సేవలు గురించి ) అవగాహనా ర్యాలీ చేయడం జరిగింది. ఈ ర్యాలీలో సంస్థయందు జరుగుతున్న ఉచిత సేవలు గురించి స్లొగన్స్ ద్వారా ప్రజలకు అర్ధమయేరీతిలో స్పీచ్ తెరపీ మరియు ఉచిత వినికిడి యంత్రాల పంపిణి గురించి నినాదలు చేస్తూ ప్లేకార్డ్స్ చూపిస్తూ అవగాహనా చేపట్టారు. ఇందులో సుమారు 150 మంది శిక్షణ పొందుతున్న ట్రైనీస్ మరియు సిబంది క్రమశిక్షణతో చురుకుగా అవగాహనా ర్యాలీని కార?నా పోలీస్ బృందం సహాయంతో మరియు సంస్థ సిబంది డాక్టర్ రాజేంద్ర కుమార్ , డాక్టర్ పాటిల్, ఇతర స్టాఫ్ మరియు బి. శ్రీనివాస్ రావు అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో విజయవంతంగా అవగాహనా ర్యాలీని నిర్వహించడం జరిగింది

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని.**

**జిల్లాలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య.**







సంగారెడ్డి,డిసెంబర్ 03,నివాస్ న్యూస్... గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా ,స్వేచ్ఛాయుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని కరీంనగర్, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్దతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాణి కుముదినిమాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికలను స్వేచ్ఛాయుతవాతావరణంలో పారదర్శకంగా నిర్వ హించాలని అన్నారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ,దాఖలైన నామినేషన్ల గురించి, ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు,తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు. రెండవ విడత నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గుర్తించిన సమస్యాత్మక గ్రామపంచాయతీ ఏరియా లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మొదటి దశ నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుతవా తావరణంలో నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికలతో ముడిపడిన అంశాలపై వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రాకేష్ , జెడ్పి సీఈవో జానకి రెడ్డి,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీనివాసా నగర్ - కృష్ణారెడ్డి కాలనీ రహదారులపై కాలనీవాసుల ఆగ్రహం

## రోడ్ల లేమిపై భారీ స్థాయి నిరసనకు హెచ్చరిక









నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా, కీసర మండల్ నాగారం డిసెంబర్ 03 : శ్రీ శివ సాయి హౌసింగ్ సొసైటీ, శ్రీనివాసా నగర్, కృష్ణారెడ్డి కాలనీవాసులు బుధవారం మీడియా సమావేశం నిర్వహించి కాలనీలో రహదారి సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో అసలు రోడ్లు లేవని, ఉన్న మార్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఎన్నిసార్లు నాగారం మున్సిపాలిటీ కమిషనర్‌కు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని నివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం వచ్చినప్పుడల్లా రోడ్లపై నీరు నిల్వ ఉండడం వల్ల నడవడం కూడా కష్టసాధ్యమై ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కాలనీకి బయట ఉన్న ప్రధాన రహదారి పక్కనే ఈ కాలనీ ఉన్నప్పటికీ, వెనుక కాలనీలకు రోడ్లు వేస్తూ తమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని వాసులు విమర్శించారు. “మేమంతా ప్రభుత్వానికి పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. అయితే మా కాలనీ రహదారి మరమ్మతులు మాత్రం నిర్లక్ష్యం చేయడమేంటి?” అంటూ ప్రశ్నించారు. సమస్యపై అధికారులు స్పందించకపోతే భారీ ఎత్తున ధర్నా నిర్వహించాల్సి వస్తుందనే హెచ్చరిక కూడా జారీ చేశారు. కాలనీవాసులు అధికారులు తక్షణమే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.







# మక్తల్ మండలం లో మంత్రి వాకిటి శ్రీహరి సమక్షం లో పలువురు కాంగ్రెస్ లో చేరిక



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మంత్రి వాకిటి శ్రీహరి సమక్షం లో మక్తల్ మండలం రుద్ర సముద్రం గ్రామానికి చెందిన పలువరు బీఆర్ఎస్,బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం. మంత్రి క్యాంప్ కార్యాలయంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వాకిటి శ్రీహరి నియోజకవర్గానికి మంత్రిగారు చేస్తున్న అభివృద్ధిని చూసి తాము కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిలో తాము పాలు పంచుకుంటామన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం..కృష్ణా మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాలలో గల భవిత కేంద్రం యందు మండల విద్యాధికారి నిజాముద్దీన్ గుడేబల్లూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రామకృష్ణ మరియు ముడుమాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఆధ్వర్యంలో డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరుపుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు ఆటలు పాటలునిర్వహించి గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా ఆటలలో పాటలలో చదువులలో అందరితో కలిసి సమానంగా పాలుపంచుకుని ఆత్మస్థైర్యంతో ఎదగాలని సూచించారు దివ్యాంగ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అశ్వరావుపేటలో జరగనున్న జిల్లా విస్తృత స్థాయి సమావేశాల విజయవంతం చేయండి: టీఎస్‌యుటీఎఫ్ మణుగూరు



**నివాస్ న్యూస్ మణుగూరు**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) మణుగూరు మండల సన్నాక సమావేశం ఈరోజు మణుగూరులో జరిగింది. డిసెంబర్ 7న అశ్వరావుపేటలో జరగనున్న జిల్లా విస్తృత స్థాయి సమావేశాల విజయవంతం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం మణుగూరు మండల విద్యాశాఖ అధికారి జి. స్వర్ణ జ్యోతి చేతుల మీదుగా జిల్లా విస్తృత స్థాయి సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు.

నేతలు మాట్లాడుతూ,

ప్రస్తుతం విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, వాటికి సరైన పరిష్కార మార్గాల కోసం జిల్లాస్థాయి సమావేశంలో కీలక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించేందుకు, బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిర్ణయాలు తీసుకునేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు వివరించారు. డిసెంబర్ 7, ఆదివారం అశ్వరావుపేటలోని అమరజీవి కామ్రేడ్ జియావుద్దీన్ ప్రాంగణం, జంగారెడ్డిగూడెం శ్రీ సాయి రంగ ఫంక్షన్ హాలులో జిల్లా విస్తృత కమిటీ సమావేశాలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. మండలంలోని యుటిఎఫ్ కార్యకర్తలందరూ వీటికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి త్రినాథ్, ఉపాధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్, తోట విజయలక్ష్మి, సీనియర్ నాయకులు గోరంట్ల సురేష్, ఎస్కే హాసన్, పూణ్యం నాగేశ్వరరావు, నర్సింగారావు, పి. సరూప రాణి, సునీత, లక్ష్మీకాంతం, సరస్వతి, టి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌యుటిఎఫ్ జిల్లా సమావేశాలకు డీఈఓకు ఆహ్వానం



**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటిఎఫ్) జిల్లా విస్తృత కమిటీ సమావేశాలు అశ్వరావుపేటలో నిర్వహిస్తున్న నేపథ్యంలో, జిల్లా విద్యాధికారి బీ. నాగలక్ష్మి కు సమావేశాల ఆహ్వాన పత్రాన్ని నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎస్.కే. యాకూబ్ పాషా, పాల్వంచ మండల ప్రధాన కార్యదర్శి జీ. హరి సింగ్, మండల కార్యకర్త అంబికా జాదవ్ కలిసి డీఈఓకు అందించారు.

# కిన్నెరసాని మోడల్ క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి

**జాతీయ స్థాయిలో మరింత పతకాలు సాధించేందుకు కృషి చేయాలి విలువిద్య కోచ్ ను నియమించుకోవాలని సూచన**



**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌ను ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతులు,హాస్టల్ నిర్వహణ, భోజన సదుపాయాలు, క్రీడా శిక్షణ వంటి కీలక అంశాలను సమగ్రంగా పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడిన ఆయన, పాఠ్యాంశాలు పూర్తయ్యాయా?, భోజనం మెనూ ప్రకారం అందుతుందా?, క్రీడా అభ్యాసం ఎలా ఉంది? వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాల కాలనిర్ణయ పట్టిక పలు అంశాలపై హెచ్‌ఎంకు సలహాలు ఇచ్చారు. తర్వాత క్రీడా మైదానాన్ని సందర్శించిన ఆయన విలువిద్య, ఆట సామగ్రిని పరిశీలించారు. ఈ ఏడాది ఎన్ని జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారు? జాతీయ పతకాలు ఎందుకు సాధించడం లేదు? అని కోచ్‌లను ప్రశ్నిస్తూ, ఈసారి తప్పకుండా జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలనే లక్ష్యంతో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. విలువిద్య కోచ్ లేరని తెలపడంతో, వెంటనే కొత్త కోచ్‌ను నియమించడానికి లేదా నైపుణ్యం గల వ్యాయామ ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై పంపేందుకు ఎటిడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. క్రీడలకు కావాల్సిన కొత్త సామగ్రి కోసం ప్రతిపాదనలు పంపితే, వాటిని పరిశీలించి నెలలోపే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల కాలనిర్ణయ పట్టికలో మార్పులు చేయాలని, ట్రెక్కింగ్ రోప్ ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేశారు. హాస్టల్ నిర్వహణ, పాఠశాల మైదానం పరిశీలించిన సర్వేశ్వర్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేస్తూ, పాఠశాల సంబంధిత సమస్యలను లిఖిత పూర్వకంగా పంపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎటిడీవో చంద్రమోహన్, హెచ్‌ఎం యన్. చందు, వార్డెన్, క్రీడా కోచ్ లు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా శాఖ విస్తృత కమిటీ సమావేశాలను విజయవంతం చేయండి



**నివాస్ న్యూస్ పాల్వంచ**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ విస్తృత కమిటీ సమావేశాలు ఈనెల ఏడవ తేదీన అశ్వరావుపేటలోని శ్రీ సాయి రంగ ఫంక్షన్ హాల్ నందు జరుగుతాయని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు పాల్వంచ టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు.జిల్లా విస్తృత సమావేశాలకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి, జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి విశిష్ట అతిథి గా పాల్గొంటారని, స్థానిక అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కూడా ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశాలలో ప్రభుత్వ పాఠశాలల మునుగడ కొరకు చర్చ చేయడం జరుగుతుందని, ఉపాధ్యాయులకు న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయ విద్యారంగంపై తీర్మానాలు చేయడం, వాటికి పరిష్కారాలు చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ పాషా, పాల్వంచ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, జి హరి సింగ్, పాల్వంచ మండల ఆఫీస్ బేరర్లు ఏ విజయభాస్కర్, ఎం రాజులు, అంబికా జాదవ్ వెంకన్న, సత్య శ్రీ, సోమ్లా, వి టి ఆర్ మోహన్ రావు, ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

భామిని : ఈ నెల ఐదో తేదిన సిఎం చంద్రబాబునాయుడు భామినిలో పర్యటించనున్న విషయం తెలిసిందే. భామిని ఆదర్శ పాఠశాలలో జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి రానున్నారు. ఈ నేపథ్యంలో సిఎం పర్యటన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌పి మాధవరెడ్డి పరిశీలించారు. హెలీప్యాడ్, సమావేశ ప్రాంగణం, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు సమన్వయంతో, ఎటువంటి ఇబ్బందీ లేకుండా కార్యక్రమం జరగాలని, అన్ని శాఖల సిబ్బంది క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జెసి యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవర్ స్వప్నిల్ జగన్నాథ్ పాల్గొన్నారు.సిఎం పర్యటనను విజయవంతం చేయాలివీరఘట్టం : ఈ నెల ఐదో తేదిన భామినిలో సిఎం చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి నిమ్మక పాండురంగ కోరారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచీ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా బాధ్యత వహించాలన్నారు. నియోజకవర్గ సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# పేద మధ్యతరగతి పిల్లల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త అన్నారు.





నివాస్ న్యూస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 03 పేద మధ్యతరగతి పిల్లల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త అన్నారు. మంగళవారం కీసర మండల పరిధిలోని, నాగారం మునిసిపాలిటీ లోని, రాంపల్లి 2బీ హెచ్ కే కాలనీ లో నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారిణి ఐ విజయకుమారితో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త లాంఛనంగా ప్రారంభించారు. నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, కీసర మండల విద్యాధికారి ఎం జమదగ్ని, కీసర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, చీర్యాలకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, రాంపల్లి 2బీహెచ్ కాలనికి సంబంధించిన 52 బ్లాక్ల చైర్ పర్సన్స్, స్థానిక ప్రజా ప్రతినిధుల పెద్దల సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్‌లో అలాట్ చేసిన మూడు హాల్స్‌లో ఈ పాఠశాలను శ్రీనివాస్ ఎస్ జి టి ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి అయిదవ తరగతి వరకు ముప్పై మంది విద్యార్థులతో ఏర్పాటు చేసామన్నారు. జిల్లా ఏ ఎస్ ఓ అయ్యన్న ఇక్కడి వసతులను ఏం డీ ఏం అవకాశాలను పరిశీలించారని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్త కాలనీ వాసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కాలనీలో నివసించే 52 బ్లాక్ల కుటుంబాల పిల్లల కోసం ఒక కిలోమీటర్ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ పాఠశాల లేనందున ప్రభుత్వం విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రభుత్వ నిబంధనల ద్వారా ఈ పాఠశాలని ఏర్పాటు చేశామని, త్వరలో అక్కడే నూతన భవనాన్ని దాతల ద్వారా వెంటనే నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎక్కడైనా బడి గుడి అభివృద్ధిలో రాజకీయాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా ముందుకి వచ్చి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఒక మంచి భవనం నిర్మించుకుందాం అని తెలిపారు. పేద మధ్యతరగతి పిల్లల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని కావున కాలనీ లో ఉన్న అందరూ తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రైవేట్ బడులలోకి పంపకుండా విధిగా ఈ బడిలోనే పిల్లలను ఎక్కువ సంఖ్యలో చేర్పించగలరని అడిషనల్ కలెక్టర్ కోరారు...

# ఆత్మవిశ్వాసంతో జీవించండి: జవహర్ నగర్‌లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం





నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా జవహర్ నగర్, డిసెంబర్ 3: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను జవహర్ నగర్ పరిధిలోని అంబేద్కర్ నగర్, ఎన్టీఆర్ కాలనీలలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి హరినాథ రెడ్డి, శేఖర చారి హాజరయ్యారు. అతిథులు దివ్యాంగులకు చంక కర్రలు మరియు దుప్పట్లు అందజేసి, వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఆత్మవిశ్వాసంతో బ్రతకాలని సూచన: ఈ సందర్భంగా రేగళ్ల సతీష్ రెడ్డి మాట్లాడుతూ, అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ మనసుకు కాదు అని పేర్కొన్నారు. దివ్యాంగులు అంగవైకల్యంతో బాధపడకుండా ఆత్మవిశ్వాసంతో జీవించాలని సూచించారు. నేడు దివ్యాంగులు అన్ని రంగాలలో తమ సత్తా చాటుతున్నారని అభినందించారు. దివ్యాంగులకు తమ ట్రస్ట్ తరఫున ఎల్లవేళలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి గౌడ్, పిఓడబ్ల్యూ విముక్తి కన్వీనర్ పెర్క సునీత, తెలంగాణ ఐక్యవేదిక వ్యవస్థాపకులు మబ్బు బాలు, జవహర్ నగర్ దివ్యాంగుల నాయకులు, శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ స్వాములు, స్థానిక దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో పోలీసులు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలపై శిక్షణ

## డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్.



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పని చేయాలి. ఎలక్షన్ విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. నారాయణపేట జిల్లా పరిధిలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తించే పోలీసులకు మక్తల్లోని అక్షర హై స్కూల్ ప్రాంగణంలో పోలీసులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డీఎస్పీ నల్లపు లింగయ్య, డీసీఆర్ బి డీఎస్పీ మహేష్ మార్గదర్శకులుగా హాజరై, పోలీసు సిబ్బందికి ఎన్నికల సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలు, ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మరియు ప్రవర్తనా నియమావళి మోడల్ కోడ్ అఫ్ కండక్ట్. కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉంటూ, రాజకీయ పార్టీలతో పక్షపాతం లేని విధంగా, చట్టపరంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోలింగ్ సెంటర్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, అక్రమంగా డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లకుబెదిరింపులు వంటి సంఘటనలు గమనిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లకు పూర్తి రక్షణ, భద్రత సహకారం అందిస్తూ శాంతి భద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఏవైనా రాజకీయ పార్టీల ఒత్తిళ్లకు లోనుకాకుండా, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి అని స్పష్టం చేశారు. ఓటు ప్రదేశాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్. 144 ఐపీఎస్ సెక్షన్, డ్రై డే, ప్రత్యేక నిబంధనలు, మహిళా భద్రత వంటి అంశాలపై వివరించారు. సీసీ కెమెరాలు ద్వారా నిఘా ఉంచాలని, ఎలాంటి గొడవలు జరిగే ఆస్కారం ఉన్న గొడవలు జరుగుతున్న వెంటనే పై అధికారులకు నివేదించాలని సూచించారు. పోలీసులు పాటించాల్సిన ముఖ్య నిబంధనలు చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే కేసులు నమోదు చేయాలని. పోలింగ్ స్టేషన్ల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ప్రచార నిషేధం, గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని తెలిపారు. ఓటర్లపై ఒత్తిడి, ప్రలోభాలకు అవకాశమివ్వకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఎటువంటి వివాదాలు తలెత్తినా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.విధుల్లో తగిన శ్రద్ధ, క్రమశిక్షణ, సమయపాలన, యూనిఫామ్ నిట్ టర్నవట్ ధరించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలింగ్ కేంద్రాల వద్దపటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

# అడవి జంతువులను వేటాడడానికి తయారు చేసిన నాటు బాంబును కొరికి కుక్క మృతి

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు : ఎస్పీ రోహిత్ రాజు



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలోని నాటుబాంబును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినే పదార్థంలా భావించి అడవి జంతువులను వేటాడటానికి తయారుచేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్పీ వివరించారు.నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో మరేవిధమైన కోణం లేదని ఎస్పీ నిర్ధారించారు.కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.

# విద్యార్థినుల్లో లక్ష్యసాధనపై నమ్మకం పెంచిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఎఎస్



**నివాస్ న్యూస్ భద్రాచలం**

భద్రాచలం బీఈడీ కళాశాలలో బుధవారం ఓ ప్రత్యేక వాతావరణం నెలకొంది. ఐటీసీ పేపర్ బోర్డు సహకారంతో మూడు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటైన వాటర్ ప్లాంట్‌ను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ప్రారంభించడంతో కళాశాల ప్రాంగణం హర్షధ్వనులతో మార్మోగింది.విద్యార్థినీలతో నేరుగా మాట్లాడిన రాహుల్, వారి లక్ష్యాలు, భవిష్యత్తు కోరికలు, ఉపాధ్యాయత్వంపై ఉన్న ఆసక్తిని తెలుసుకుని వారి స్పష్టతను అభినందించారు.గ్రామాల నుంచి వచ్చి ఉన్నత లక్ష్యాలు సాధించాలన్న మీ అభిలాష అభినందనీయం. నిజాయితీతో కష్టపడి చదివితే మంచి ఉపాధ్యాయులుగా సమాజానికి సేవ చేసే స్థాయికి తప్పకుండా చేరతారని ప్రోత్సాహించారు. విద్యార్థినీలకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలను అందించడం,టెట్, డీఎస్సీ కోచింగ్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం వంటి విషయాలను కూడా ఆయన వెల్లడించారు. అంతేకాక,కళాశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సేవా దృక్పథంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఐటీసీ పేపర్ బోర్డు సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్,ప్రిన్సిపాల్ డా.వీరా నాయక్,డీఈడీ ప్రిన్సిపాల్ భవాని, ఐటీసీ ఉన్నతాధికారి చంగల్ రావు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

# వెంకటకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చూపించి సాల్వతో సన్మానించిన మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

గోవిందరావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగుల వెంకటకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేపించి పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి సీతక్క మంత్రి సీతక్క వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి ,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రసపుత్ సీతారామ్ నాయక్ మండల నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారికి నూతన పుష్ప వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామగిరి జగదీష్ కూతురికి నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఐ ఎన్ టి యు సిజిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ అనిల్ యాదవ్ ,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఉప్పల్ మాజీ ఎంపీటీసీ బిజెపిలో చేరిక





**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఉప్పల్ మాజీ ఎంపిటిసి తూర్పాటి అరుణ క్రాంతి కుమార్ బుధవారంరోజు భారతీయ జనతా పార్టీ లో ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జాయిన్ కావడం జరిగింది ఇన్ని రోజులకి బి ఆర్ ఎస్ పార్టీ మునిగిపోయిన పడవ అని అర్థం అయినట్టుంది..

# అందుకే మోదీ మాటను ప్రపంచ నేతలు వింటున్నారు ఆర్ఎస్ఎస్ చీఫ్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

భారత్ బలం పెరగడం వల్లే మోదీ మాటను శ్రద్ధగా వింటున్నారన్న భగవత్

ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కీలక వ్యాఖ్యలు

సమాజాన్ని ఏకం చేసే పనిలో ఆలస్యంపై ఆత్మపరిశీలన అవసరమని వ్యాఖ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడినప్పుడు ప్రపంచ దేశాల నేతలు ఎంతో శ్రద్ధగా వింటున్నారని, దీనికి కారణం అంతర్జాతీయ వేదికపై భారత్ బలం, సత్తా ప్రదర్శితం కావడమేనని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. భారత్‌కు దక్కాల్సిన సరైన స్థానం ఇప్పుడు లభిస్తోందని, అందుకే ప్రపంచం మన దేశాన్ని గమనిస్తోందని ఆయన పేర్కొన్నారు. పూణెలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగవత్ ప్రసంగించారు. భారత్ అభివృద్ధి పథంలో పయనిస్తే ప్రపంచ సమస్యలు పరిష్కారమవుతాయని, ఘర్షణలు తగ్గి శాంతి నెలకొంటుందని విశ్వాసం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు కూడా భారత్ నుంచి ఇదే ఆశిస్తున్నాయని ఆయన తెలిపారు. సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తయినప్పటికీ, సమాజాన్ని ఏకం చేసే పనిలో ఇంత జాప్యం ఎందుకు జరిగిందనే దానిపై ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని భగవత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, తొలితరం కార్యకర్తల త్యాగాల వల్లే సంఘ్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకుందని గుర్తుచేశారు. తాము ఆలస్యంగా రాలేదని, తమ మాట వినడం మీరే ఆలస్యం చేశారని ఒక సందర్భంలో తాను చెప్పినట్లు భగవత్ గుర్తు చేసుకున్నారు. “వైవిధ్యంలో ఏకత్వమే మన పునాది. ధర్మం ఆధారంగా మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి” అని ఆయన పిలుపునిచ్చారు.

# సంగారెడ్డి జిల్లా వీర శైవ సమాజంలో నూతన పదవులు..





సంగారెడ్డి, డిసెంబర్ 03,నివాస్ న్యూస్...సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజంలో పదవుల నియామకాలు పూర్తయ్యాయి. సమాజం అభివృద్ధి, కార్యక్రమాల సమన్వయం, సభ్యులతోఅనుసంధానం బలోపేతం చేయడానికి కీలక బాధ్యతలు కొన్ని వ్యక్తులకు అప్పగించారు. ఈ సందర్భంగా వెన్న చక్రేశ్వర్,మరెల్లి అడివప్పలను గౌరవ సలహాదారులుగా నియమించారు. సమాజ కార్యకలాపాలు, సలహాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల్లో వీరి సూచనలు కీలకంగా ఉండనున్నాయి. మీడియా గౌరవ సలహాదారుగా ఉ ల్లి గడ్డల శివకుమార్ నియమిస్తూ ఇక మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమాజ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి మాడపు శరత్ బాబును మీడియా అధికార ప్రతినిధిగా నియమించారు. జిల్లాలో సమాజ సేవ, కార్యక్రమాలు, అధికారిక సమాచారాన్ని సమయానుసారం ప్రజలకు చేరవేయడంలో

ఆయన కీలకపాత్ర పోషించనున్నట్లు తెలిపారు. ఈ పదవులు సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్పలపల్లి నర్సింలు ఆధ్వర్యంలో నియమించారు.

# ఎన్నికల శిక్షణా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి





**నివాస్ న్యూస్ భద్రాద్రి**

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పర్యవేక్షణకు నియమితులైన పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి బుధవారం జిల్లాలోని పలు మండలాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచనలు జారీ చేశారు.ల ముందుగా ఆయన ఆర్వోలు ఏ ఆర్ ఓ ల శిక్షణ కేంద్రాలను సందర్శించారు. పరిశీలనలో భాగంగా పాల్వంచ మండలంలోని అనుబోస్ కాలేజీలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేసి, శిక్షకులు ఇస్తున్న మార్గదర్శకాలు, శిక్షణ పాఠ్యాంశాలు, హాజరు రికార్డులు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. అనంతరం బర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , భద్రాచలం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి అందజేస్తున్న నామినేషన్ ప్రక్రియ, కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల రోజున చేపట్టాల్సిన వివిధ విధులపై శిక్షణ నాణ్యతను సమీక్షించారు. శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు, సమృద్ధిగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ..గ్రామపంచాతీ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనవి.ప్రతి ఆర్వో , ఏ ఆర్ ఓ లు ఎన్నికల సిబ్బంది చట్టబద్ధంగా తమకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వర్తించాలి అని అన్నారు. శిక్షణా దశలోనే అన్ని విధానాలు పూర్తిగా అవగాహన చేసుకుని తర్వాత క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలి. చిన్న తప్పిదం కూడా ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి చర్యలో జాగ్రత్త వహించాలి” అని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని సూచనలు, మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. తదుపరి నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు లక్ష్మీదేవిపల్లి మండలంలోని జీపీ లక్ష్మీదేవిపల్లి, జీపీ శ్రీనగర్ కాలనీ అలాగే సుజాత్‌నగర్ మండలంలోని జీపీ సీతంపేట బంజారా, జీపీ సర్వారం కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రత, సిబ్బంది హాజరు, క్యూలైన్ వ్యవస్థ మొదలైన అంశాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా కార్యాచరణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందని పరిశీలకులు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ : ఐబొమ్మ రవిని మరోసారి కస్టడీకి కోరుతూ పోలీసుల పిటిషన్.






**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

4 కేసుల్లో ఏడు రోజులు కస్టడీకి కోరుతూ నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు. రేపు కౌంటర్ దాఖలు చేయాలని ఐబొమ్మ రవి తరఫు న్యాయవాదికి కోర్టు ఆదేశం. ఇప్పటివరకు ఒక్క కేసులోనే రెండుసార్లు కస్టడీకి తీసుకుని విచారించిన పోలీసులు.

# బాలికను దత్తత తీసుకున్న అమెరికన్ దంపతులు

## ధ్రువపత్రం అందజేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా.

నరసరావుపేట నివాస్ న్యూస్ డిసెంబర్3

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న బాలికను అమెరికన్ దంపతులు దత్తత స్వీకరించారు. తల్లిదండ్రులు వదిలివేసిన అమర ప్రగతి(2) అను బాలికను అమెరికన్ దంపతులకు దత్తత ఇస్తూ జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ధ్రువపత్రం అందజేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో అమెరికన్ దంపతులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. దత్తత తీసుకునేందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. దంపతుల ఆర్థిక పరిస్థితి, పిల్లల అవసరం తదితర అంశాలను పరిశీలించి దత్తత ధ్రువపత్రం జారీ చేశారు. బాలికకు 21 ఏళ్ల వయసు వచ్చే వరకూ తన సంరక్షణను పర్యవేక్షిస్తామన్నారు. మొదటి సంవత్సరం ప్రతి వారం బాలిక పెంపకంపై సమీక్ష ఉంటుందన్నారు. అనంతరం మూడేళ్ల పాటూ నెలకోసారి, ఆ తర్వాత ఏడాదికోసారి సమీక్ష చేస్తామన్నారు. సురక్షితమైన దత్తత కోసం ఐసీడీఎస్ ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి ఎం. ఉమాదేవి, దత్తత మేనేజర్ ఎం కుమారి, డి.సి.పి.ఓ శౌరిరాజు, మిషన్ వాత్సల్య కోఆర్డినేటర్ సంతోష్ కుమారి,ఈవో ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ మద్యం కుంభకోణం లో పాల్గొన్న తలారి రంగయ్య

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3 హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్. చేసేది డిటిపి అండ్ ప్రింటింగ్ నకిలీ లేబుల్ స్టిక్కర్లు(Branded)ఇతను ఆంధ్రప్రదేశ్లో జనార్దన్ రావు శ్రీనివాసరావులతో కలిసి నకిలీ లేబుల్ లను ముద్రించి.. ఆంధ్రప్రదేశ్ లో నకిలీ మద్యం కుంభకోణంలో పాల్గొన్నాడు. ఏపి బ్రాండ్ ల స్టిక్కర్ లు: ఆంధ్ర గోల్డ్ విస్కీ, ట్రాపీకానా, రాయల్ లాన్సర్ వంటి బ్రాండ్ల నకిలీ లేబుల్ లను తయారు చేశాడు. ఎ ఏ కాలం లో : 2022 నుంచి 2024 జనవరి వరకు అప్రతిహాతంగా దాదాపు 2,30,000 లేబుళ్లను ఇతను ముద్రించగా , ఆ నకిలీ లేబుల్ లను నకిలీ మద్యం ను ఒరిజినల్ గా.. ఒరిజినల్ లేబుల్ గా అమ్మారు. మద్యం కుంభకోణంలో ఇతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించారు.






Sri VINAYAKA SOLAR SYSTEM

Managing Director :
Dr. PRAKASH JADAV

Office Address :
1st Floor, # 5-6-33/2,
Opp. SBI Bank,
Bhavani Medical Shop
Bus Depot Road, KHAMMAM.

నివాస్ న్యూస్

WEBSITE :
solarvinayaka.com

EMAIL ID :
solarvinayaka.com@gmail.com

CONTACT NUMBERS :
9000005078
7672005078
6300955078

YouTube




## ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం : ముగ్గురు యువకులు మృతి!

ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్

డిసెంబర్ 3 ఖమ్మం జిల్లా డిసెంబర్03 ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది, అతి వేగం ముగ్గురు ప్రాణా లను బలి తీసుకుంది. సత్తుపల్లిలో బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. సత్తు పల్లి మండలం కిష్టారంలో వేగంగా దూసుకువచ్చిన ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు మృతి చెందారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.కారు వేంగంగా వెళ్తూ.. అదుపుతప్పి హైవేపై డివైడర్ ను ఢీ కొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులు చంద్రుగొండ నుంచి సత్తుపల్లిలోని జరుగుతున్న శుభకార్యానికి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు



సత్తుపల్లి పట్టణం కొమ్మేపల్లి కాలనీకి చెందిన సిద్దేశీ జాయ్ (18), చంద్రుగొండకు చెందిన మర్సకట్ల శశి (12), షాదిక్ (16)గా గుర్తించారు. ఈ ఘటనలో తలారి అజయ్, ఇమ్రాన్ అనే యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను సత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. కారులో మొత్తం ఐదుగురు ప్రయాణం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అతివేగమే రోడ్డు ప్రమాదానికి దారితీసిందని ప్రాథమికంగా నిర్ధారించారు. మృతదేహాలను పోస్టుమా ర్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టా రు. అయితే ఐదుగురు కూడా మైనర్లు కావడంతో.. ఏమైనా మత్తులో డ్రైవింగ్ చేశారా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్టుల మహా ధర్నా విజయవంతం

జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్
రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన జర్నలిస్టులు
నినాదాలతో హోరెత్తిన సమాచారశాఖ కమిషనర్ కార్యాలయం
మహా ధర్నాలో పాల్గొన్న వయోధిక జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాయకులు







హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ డిమాండ్ చేశారు. నేడు టియుడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో హైదరాబాద్, మాసబ్ ట్యాంక్ లోని సమాచార శాఖ కార్యాలయం వద్ద జరిగిన మహాధర్నా విజయవంతం అయిందని వారు పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులంతా తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయ్యిందని, అయినప్పటికీ కొత్త అక్రిడియేషన్ కార్డులు ఇవ్వడం లేదని, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించడం లేదని హెల్త్ కార్డులను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. దీనికి తోడు జర్నలిస్టులకు సంబంధించిన కమిటీలను వేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులను విస్మరించడం తగదన్నారు. గొంతెమ్మ కోరికలను జర్నలిస్టులు కోరడం లేదని గతంలో అమలు చేసిన వాటినే సంపూర్ణ స్థాయిలో అమలు చేయాలని అడగడం తప్పా? అని ప్రశ్నించారు. జర్నలిస్టుల్లో అనేకమంది పేద మధ్యతరగతి వర్గాల వారు ఉన్నారని వారంతా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న సంగతిని గుర్తించాలన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని మహా ధర్నా ద్వారా వారు మేల్కొవాలని చెప్పారు. తక్షణమే హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కొత్త అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## దివ్యాంగులైన సంతానంతో తల్లిదండ్రులకు కలత వద్దు

ఉండ్రాజవరం (తూర్పు గోదావరి) : దివ్యాంగులైన సంతానం కారణంగా తల్లిదండ్రులు కలత చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం నుంచి అందవలసిన ఉపకార వేతనాలను, వారి సంరక్షణకు సంబంధించి, ఏ విధమైన సహాయ సహకారాలైనా అందించడానికి అందుబాటులో ఉంటానని పారా లీగల్ వాలంటీర్ కాకర్ల నాని దివ్యాంగులకు భరోసా కల్పించారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని, మండలంలోని మోర్త నెంబర్ 1. స్కూల్, భవిత స్కూల్లో నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. తణుకు మండల న్యాయ సేవా కమిటీ ఛైర్మన్, జిల్లా అడిషనల్ జడ్జి ఆదేశానుసారం మండలంలోని

కె.సావరం, చివటం, పాలంగి ,మోర్త ,గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దివ్యంగులు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి చేయూత నివ్వాలని కోరారు.

# క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్న చిన్నారులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

కృష్ణా జిల్లా పామర్రు శివారు యడదిబ్బ గ్రామంలో ఉరి వేసుకుని పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య కుక్కను తరమడానికి వెళ్తే.. ఇంట్లో రూ.1500 డబ్బులు తీశాడని నింద వేయడంతో మనస్థాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న కైలే యశ్వంత్(15) డబ్బులు ఇచ్చేస్తామంటే తీసుకోలేదని.. మా ఇంట్లో ఏది పోయినా నీదే బాధ్యత అని బెదిరించడంతో తన కొడుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడని విలపించిన తండ్రి రాజేశ్.

# 2010 నుండి 2025 మధ్యలో ఎవరైనా డిగ్రీ ఫెయిల్ అయిన వారు ఉంటే



ANDHRA UNIVERSITY

From:
THE REGISTRAR
No. CE ROOM/Spl. Drive Exams./2025.

Visakhapatnam
Dt: 01-12-2025

NOTIFICATION

Sub: AU – Examiantion Block – Conduct of Special Drive Examiantions for all the UG, PG & Professional Courses - Reg.
Ref: Orders of the Hon'ble Vice-Chancellor, dated. 01-12-2025.

*****

Online registrations for Special Drive Examinations to Under Graduate, Post Graduate and Professional Courses, are invited from 2010 – 2011 admitted batch to 2025 course completed batch. Following is the schedule for failed candidates to appear backlog subjects in the Under Graduate, Post Graduate and Professional Courses to conduct of Special Drive examinations is given below:

Online Registration Link: https://exams.andhrauniversity.edu.in/splexam/dashboard.php

| | |
|---|---|
| Uploading Notification in AU Website | - 03-12-2025 |
| Registration of examination fee | - 04-12-2025 to 26-12-2025 |
| Submission of Heading Slips to Confidential section | - 28-12-2025 |
| Handing over of Special Drive question papers from Confidential Section to E9 section | - 30-01-2026 |
| Commencement of Special Drive examinations (Tentatively) | - 20-02-2026 |
| Examination centre | - AU campus |

Fee Structure:
1. A fee of Rs. 1500/- (Rupees one thousand five hundred only) per each paper (Theory).
2. A fee of Rs 3,000/- (Rupees three thousand only) per each paper (Lab,Viva,Project, etc.,).

Examination Centre, Time-Tables will be displayed later in AU website (exams.andhrauniversity.edu.in).
There is no provision of revaluation for special drive examination.

(T.CHITTI BABU)
JOINT REGISTRAR &
CONTROLLER OF EXAMINATIONS

CONTROLLER OF EXAMINATIONS
ANDHRA UNIVERSITY
VISAKHAPATNAM

Copies to:
The Principals of AU Constituent Colleges
The Principals of all the Affiliated colleges offering UG, PG and Professional Courses
The Dean (UG & PG Examinations)
The Dean (Confidential Section)
The Director (AUCC)
The PRO, Media Cell, AU with a request to publish the Notification in all the News papers and telecast in the Electronic Media as News item.
Secretary to VC, PA to R.
All the officers in the Examinations Block
The Superintendents, A VI, E I to E X and S I sections with a direction to make necessary arrangements

Note: Examination Fee once paid will not be refundable.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

ఆంధ్ర యూనివర్సిటీ స్పెషల్ డ్రైవ్ ఎగ్జామినేషన్ కండక్ట్ చేస్తుంది.. ఇదొక మంచి అవకాశం.

# సర్పంచ్ పదవికి తండ్రీకొడుకుల మధ్య పోటీ



**మెదక్ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన తండ్రి మానెగళ్ళ రామకృష్ణయ్య, కొడుకు వెంకటేష్ 1563 మంది ఓటర్లు ఉన్న ఆ గ్రామంలో సర్పంచ్ స్థానానికి 10 నామినేషన్లు దాఖలు..

# విజయవాడలో హైడ్రా తరహా కూల్చివేతలు



**విజయవాడ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

భవానీపురంలో 42 ఫ్లాట్స్ కూల్చివేత.. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేత 42 ఫ్లాట్స్ కూల్చివేతతో రోడ్డున పడ్డ బాధితులు.. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న బాధితులు 25 ఏళ్లుగా నివాసముంటున్న తమను వెళ్లగొడుతున్నారని బాధితుల ఆవేదన.. పోలీసులతో బాధితుల వాగ్వాదం

# అమరావతికి రాజధాని హోదాకేంద్రం సవరణ బిల్లు



**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

అమరావతిని అధికారికంగా రాజధానిగా ప్రకటించేందుకు కేంద్రం సవరణ బిల్లును తీసుకొస్తోంది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2)లో సవరణ ద్వారా అమరావతిని స్పష్టంగా రాజధానిగా చేర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి న్యాయశాఖ ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంట్ ఆమోదం తర్వాత గెజిట్ నోటిఫికేషన్ జారీచేస్తే అమరావతి రాజధాని హోదాకు చట్టబద్ధత ఏర్పడుతుంది.

# ట్రాఫిక్ చలాన్లపై 100% డిస్కౌంట్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 3**

మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయా..? ఆ మొత్తాన్ని చెల్లించడానికి రాయితీ కోసం ఎదురు చూస్తున్నారా..? అయితే.. ఇది మీకు నిజంగా శుభవార్త. డిసెంబర్ రెండో వారంలో.. సరిగ్గా డిసెంబర్ 13న జరగబోయే దేశవ్యాప్త లోక్ అదాలత్‌లో మీ పాత ట్రాఫిక్ చలాన్లను 50 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీతో (డిస్కౌంట్‌తో) క్లియర్ చేసుకునే అద్భుత అవకాశం లభించింది.

ఈ లోక్ అదాలత్ ద్వారా చలాన్‌లను సెటిల్ చేసుకోవడం వలన.. మీపై ఉన్న కేసు పూర్తిగా క్లోజ్ అవుతుంది. భవిష్యత్తులో మళ్లీ ఆ చలాన్లకు సంబంధించి కోర్టు విచారణ ఉండదు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పర్య వేక్షణలో ఈ లోక్ అదాలత్ లను నిర్వహిస్తారు. చిన్నపాటి ట్రాఫిక్ ఉల్లంఘనలను ఇక్కడ పరిష్కరిస్తారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 11 రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా భాగమవుతోంది.

రాయితీకి అర్హత ఉన్న ట్రాఫిక్ ఉల్లంఘనలు..

చిన్నపాటి ఉల్లంఘనలు, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పాత ఈ-చలాన్లను ఈ లోక్ అదాలత్‌లో సెటిల్ చేసుకోవచ్చు. వాటిలో ముఖ్యంగా.. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, సీట్‌బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం,

రెడ్ సిగ్నల్ జంప్ చేయడం, సాధారణ ఓవర్ స్పీడింగ్ కేసులు, రాంగ్ పార్కింగ్ ఉల్లంఘనలు, పొల్యూషన్ సర్టిఫికేట్ లేకపోవడం వల్ల విధించిన చలాన్లు, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం వల్ల విధించిన చలాన్లు,

నంబర్ ప్లేట్ లేకపోవడం,

ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లోపాలు, ఇతర పొరపాట్లతో తప్పుగా నమోదైన చలాన్లు.. ఇన్నీ ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చు.

అధికారులు స్పష్టం చేసిన దాని ప్రకారం.. ప్రాణాలకు ముప్పు కలిగించే లేదా తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులకు ఈ రాయితీ వర్తించదన్నారు.

దీనిలో.. మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), హిట్ అండ్ రన్ కేసులు, ప్రమాదకర డ్రైవింగ్, గాయాలు లేదా మరణాలకు దారితీసిన రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు ఉన్నాయి.

# ఆటోలో గుర్తు తెలియని మృతదేహాలు!



**హైదరాబాద్. నివాస్ న్యూస్ డిసెంబర్ 03**

హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణ గుట్టలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది రోమాన్ హోటల్ ఎదురుగా ఉన్న ఓ ఆటోలో ఇద్దరి మృతదేహాలను స్థానికులు గుర్తించారు. ఆటోలో యువకుల మృత దేహాలు కనిపించడంతో కంగారుపడిపోయిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. మృతులను మహమ్మద్ జహంగీర్, ఇర్ఫాన్‌గా గుర్తించారు. ఘటనాస్థలంలో డ్రగ్స్ ఇంజెక్షన్లను గమనించారు. దీంతో స్టెరాయిడ్స్ ఓవర్ డోస్‌లో తీసుకోవడం వల్లనే వీరు మృతిచెంది ఉంటా రని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన

## పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి
## ములుగు జిల్లాకు ఆత్మగౌరవ భవనం నిర్మాణం త్వరలో
## పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి ముత్తయ్య





**నివాస్ న్యూస్, వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 3**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన

పెరిక కుల ములుగు జిల్లా సదస్సులో

తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి ముత్తయ్య

ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ

"ఐక్యతతోనే హక్కులను సాధించవచ్చు.

పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం అత్యంత కీలకం"అని విజ్ఞప్తి చేశారు.

పెరిక కులస్థులు ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని పునాదిగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్నప్పటికీ,

ఇటీవలి కాలంలో రాజకీయాలు, విద్య, ఉద్యోగాలు వంటి రంగాల్లో ముందుకు వస్తున్నారని వివరించారు.

వారి సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర సంఘం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతుందన్నారు.

ప్రతి జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

బి.సి లకు రాజకీయం పునాది – సాయిని నరేందర్

సదస్సులో మాట్లాడిన రాష్ట్ర అధికార ప్రతినిధి సాయిని నరేందర్ మాట్లాడుతూ

బి.సి శఖం పెరిక కుల చైతన్యం రాజకీయ హక్కుల సాధన

ఈ మూడు దిశల్లో రాబోయే రోజుల్లో పెద్ద ఉద్యమం అవసరమని అన్నారు.

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు అయినప్పటికీ,

బి.సి లకు చట్టసభల్లో సరైన వాటా దక్కలేదు," అని పేర్కొన్నారు.

జనాభా ప్రాతిపదికన బి.సి రిజర్వేషన్ల కోసం జరిగే పోరాటంలో

పెరిక కులస్థులు ముందుండాలి, అని పిలుపునిచ్చారు.

సదస్సులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు

ఆక రాధాకృష్ణ, చింతం లక్ష్మీనారాయణ, బొలిశెట్టి రంగారావు, అప్పనీ సతీష్,

పూజారి సమ్మయ్య, చిలకమారి పుల్లయ్య, దంతెనపల్లి నరేందర్,

సాయిని మహేశ్వర్, చిలకమారి సతీష్, దంతెనపల్లి భద్రయ్య,

ఎర్రంగారి సురేశ్, ముత్తినేని ఆదినారాయణ, ఆకుల శ్రీనివాస్,

ఆకిరెడ్డి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా పెరిక కుల కొత్త అధ్యక్ష – కార్యదర్శులు

సదస్సులో ఏకగ్రీవంగా ఎన్నికైనవారు:

అధ్యక్షుడు: పల్నాటి నాగేశ్వరరావు (వెంకటాపురం మండలం)

ప్రధాన కార్యదర్శి: సాయిని శ్రీనివాస్

అధికార ప్రతినిధి: ధర్మపురి శ్రీనివాస్

గౌరవ అధ్యక్షుడు: పూజారి సురేందర్

అధ్యక్షుడిగా ఎన్నికైన పల్నాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ

"నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర – జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు.

ములుగు జిల్లాలో పెరిక కుల ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేస్తాను," అన్నారు.

జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మాణం,

పెరిక విద్యార్థులకు విద్యా సహకారం,

వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాలలో బి.సి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని తెలిపారు.

త్వరలో ములుగు జిల్లా పూర్తి కమిటీని ప్రకటించి

ఒక భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు.

కొత్తగా ఎన్నికైన నాయకులను రాష్ట్ర నాయకులు

సంగని మల్లేశ్వర్, లక్కర్సు ప్రభాకర్ వర్మ, ధనేకుల కృష్ణ, కోట మల్లికార్జున్, కర్రే సురేందర్, చిడెం మోహన్ రావు, దిడ్డి మోహన్ రావు, సంగని హరికిషన్, గంప నాగరాజు, శ్రీధర్ల జగదీశ్వర్, నట్టే మోహన్ రావు, కానుగంటి శ్రీనివాస్,

అంకత మల్లికార్జున్ రావు, బియ్యాని శివకుమార్, బోడకుంటి సుధాకర్

అభినందించారు.

# ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందిస్తూ, పోలీస్ శాఖ పట్ల వారికి భరోసా కల్పించండి గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్

**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 3**




విలేజ్ అడాప్టెడ్ కానిస్టేబుల్ ద్వారా ప్రతి గ్రామ సమాచారాన్ని సేకరించి, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలి. సచివాలయ మహిళా పోలీసుల ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించి, వారి సమస్యలు తెలుసుకోవాలి. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వాటి భారిన పడకుండా చర్యలు తీసుకోవాలి. ఈరోజు (03.12.2025) సాధారణ వార్షిక తనిఖీల్లో భాగంగా తుళ్లూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని తాడికొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి, పలు అంశాల గురించి సమీక్ష నిర్వహించి, పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ దర్యాప్తులు పెండింగులో ఉన్న కేసులు, దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న కేసులు, కోర్టుల్లో ట్రైల్ పెండింగు ఉన్న కేసులు, అరెస్టులు పెండింగు కేసులు, ఛార్జ్ షీట్లు పెండింగ్ ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి, తగిన చర్యలు తీసుకోవాలి. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను, గ్రామాల వారీగా నేరాలు మరియు కేసుల వివరాలను గురించి ఆరా తీసి, పోలీస్ వారు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. తప్పనిసరిగా ప్రతి గ్రామానికి అడాప్టెడ్ కానిస్టేబుల్ ను నియమించి, ఆ గ్రామంలో ఉన్న శాంతి భద్రతల సమస్యలను తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తూ, భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా చూడాలి. గ్రామ మహిళా పోలీసుల ద్వారా ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వారు ప్రజలు తమ సమస్యలను పోలీస్ వారి దృష్టికి తీసుకోవచ్చే వాతావరణాన్ని కల్పించే విధంగా కృషి చేయాలి. ఈ రోజుల్లో ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాలు మరియు డిజిటల్ అరెస్టుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వారు ఆ నేరస్తుల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలి.గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల, చట్ట పరమైన చర్యల గురించి విద్యాసంస్థలు, ఇతర ప్రదేశాల్లో అవగాహన కల్పించి, ఎవరూ వీటికి లోనుకాకుండా చర్యలు తీసుకోవాలి. పోలీస్ స్టేషన్, పరిసరాలను పరిశీలించి, నిర్వహణ మెరుగు పరచాలని, ఫిర్యాదు దారులు తమ సమస్యలను పోలీస్ వారికి చెప్పుకునే అనువైన వాతావరణాన్ని పోలీస్ స్టేషన్లో కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వారిపై నిఘా పెట్టీ, తగిన కౌన్సెలింగ్ నిర్వహించాలని, వారు మరల ఎటువంటి నేరాల్లో పాల్గొనకుండా చూడాలి. పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవించే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డుకు, రోడ్డు ప్రమాద చిహ్నాలను ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలి, అదే విధంగా డ్రోన్ కెమెరాతో డ్రోన్ గస్తీ నిర్వహిస్తూ చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి కృషి చేయాలి. ఎస్పీ గారితో పాటు తుళ్లూరు డిఎస్పీ మురళీ కృష్ణ గారు, ఎస్బి డీఎస్ప గొట్టిపాటి. శ్రీనివాసులు, తాడికొండ సీఐ వాసు, తదితరులు పాల్గొన్నారు.